సాక్షి విశాఖపట్నం

శుక్రవారం । 27 । సెప్టెంబర్ । 2024



తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీ గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, కుంభా రవిబాబు, పండుల రవీంద్ర, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి, అదీప్‌రాజ్, మళ్ల విజయప్రసాద్, వాసుపల్లి, తిప్పల నాగిరెడ్డి, పార్టీ నేతలు కోలా గురువులు, కేకే రాజు, జి.వెంకటేశ్వరరావు

న్యూస్‌రీల్

వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా అమర్‌నాథ్

పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా మళ్ల విజయప్రసాద్



సాక్షి, విశాఖపట్నం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నియమితులయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియామకాలు చేపట్టినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడిగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, పార్టీ పీఏసీ మెంబర్, రాష్ట్ర ఎస్టీ విభాగం అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. అలాగే విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా మళ్ల విజయప్రసాద్‌ను నియమించారు.

ఐదుగురు తహసీల్దార్లకు బదిలీ

మహారాణిపేట: ఉమ్మడి విశాఖ జిల్లాలో మరో ఐదుగురు తహసీల్దార్లకు బదిలీ జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఉమ్మడి విశాఖ జిల్లా నోడల్ అధికారి ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. పద్మనాభం తహసీల్దార్ ఎం.ఆనందకుమార్‌ను పెందుర్తి తహసీల్దార్‌గాను, పెందుర్తి తహసీల్దార్ కె.వేణుగోపాల్‌ను వీఎంఆర్‌డీఏ స్పెషల్ తహసీల్దార్(ఎల్ఏ)గాను బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న కె.ఆనందరావును పద్మనాభం తహసీల్దార్‌గాను, సబ్బవరం తహసీల్దార్ బి.రవికుమార్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లాకు, అల్లూరి జిల్లా కలెక్టరేట్ పర్యవేక్షకులు బి.చిన్నికృష్ణను అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు.

టెట్‌కు జిల్లాలో 8 కేంద్రాలు

విశాఖ విద్య : టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్–2024కు జిల్లాలో ఎనిమిది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీఈవో చంద్రకళ తెలిపారు. అక్టోబర్ 3 నుంచి 21 వరకు జరిగే ఈ పరీక్షకు 60,574 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి ఏదైనా సమాచారం కోసం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్ చేసుకోవాలని సూచించారు.

టార్పాలిన్ కప్పండి.. లేకపోతే రూ.11 వేలు జరిమానా

గోపాలపట్నం: నగర పరిధిలో ఇసుక, బొగ్గు వంటివి తీసుకువెళ్లే వాహనదారులు టార్పాలిన్ కప్పి వెళ్లాలని, లేకపోతే రూ.11,000 జరిమానా విధిస్తామని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం ఒక ప్రకటనలో హెచ్చరించారు. టార్పాలిన్ కప్పకుండా వెళ్లడం వల్ల వెనుక వచ్చే వాహనచోదకులు కళ్లల్లో ఇసుక, బొగ్గు పొడి పడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇసుక, బొగ్గు, ఐరన్ ఓరు రవాణా చేసే వాహనదారులు ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. లేని పక్షంలో జరిమానాతో పాటు వాహన పర్మిట్ రద్దు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

నేడు ఇండస్ట్రీ మీట్

మహారాణిపేట: ఇండియా కెమ్–13వ ద్వైవార్షిక అంతర్జాతీయ ప్రదర్శన, సమావేశంలో భాగంగా ఫిక్కీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇండస్ట్రీస్ మీట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మీట్ జరుగుతుందని, వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై పలు అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కెమికల్స్, పెట్రోకెమికల్స్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, ఔత్సాహికులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నోవోటెల్ హోటళ్లో ఈ మీట్ జరగనుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్, కేంద్ర రసాయనాలు, పెట్రో కెమికల్స్ శాఖ కార్యదర్శి నివేదిత శుక్లా వర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్, ఫిక్కీ ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

మహారాణిపేట: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వచ్చే ఒకటో తేదీన ఇంటి వద్దనే పంపిణీకి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమం అమలుపై గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ సమీక్షించారు. అక్టోబర్ ఒకటో తేదీన శతశాతం పింఛన్ పంపిణీ పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించా రు. 2న గాంధీ జయంతి సందర్భంగా సెలవు ఉంటుందన్నారు. మిగిలిన లబ్ధిదారులకు 3న అందజేయాలని స్పష్టం చేశారు. పింఛన్ లబ్ధదారులందరూ సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు.





ప్రపంచ పర్యాటక దినోత్సవం నేడు

పర్యాటక ప్రాజెక్టులు పట్టాలెక్కేనా?

నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం

- గత ప్రభుత్వ హయాంలో రూ.8,806 కోట్ల పెట్టుబడులు
- ఉమ్మడి విశాఖ జిల్లాలో 64 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్
- ఇవి పూర్తయితే 19 వేల మందికి ఉపాధి అవకాశాలు
- టూరిజం ఒప్పందాలపై పట్టించుకోని కూటమి ప్రభుత్వం

సాక్షి, విశాఖపట్నం: ప్రకృతి అందాలకు నిలయంగా.. దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఒకటిగా విశాఖపట్నానికి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. విశాఖ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పలు కొత్త ప్రాజెక్టులను తీసుకొచ్చింది. జీఐఎస్–2023 సదస్సులో రూ.8,806 కోట్ల విలువైన టూరిజం ప్రాజెక్టులకు ఏర్పాటు చేసేందుకు ఎంవోయూలు జరిగాయి. గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన రిక్రియేషన్ అండ్ అడ్వెంచర్ టూరిజం విభాగంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్, టర్కీ, ఫ్రాన్స్ తదితర దేశాలు ఆసక్తి చూపించాయి. ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కే సమయంలో ప్రభుత్వం మారిపోయింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ప్రపంచ పర్యాటక పటంలో విశాఖ ప్రముఖ స్థానాన్ని సంపాదించే అవకాశం ఉంది. కానీ కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై దృష్టి సారించకపోవడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టులొస్తే ఉపాధి అవకాశాలు..

విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యాటక అవకాశాలు పుష్కలంగా ఉన్న ప్రతి ప్రాంతంలోనూ గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు వివిధ సంస్థలు ముందుకొచ్చాయి. మొత్తంగా పర్యాటక రంగానికి సంబంధించి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్(జీఐఎస్)లో రాష్ట్రవ్యాప్తంగా రూ.21,941 కోట్లతో 129 ప్రాజెక్టులకు ఎంవోయూలు జరిగాయి. ఇందులో సగం వరకు అంటే 64 ప్రాజెక్టులు ఉమ్మడి విశాఖకు సంబంధించినవి కావడం విశేషం. మొత్తం రూ.8,806 కోట్లతో విభిన్న రకాల ప్రాజెక్టులకు ఎంవోయూలు జరిగాయి. ఇవన్నీ ప్రారంభమైతే.. ప్రత్యక్షంగా 18,205 మందికి, పరోక్షంగా 20 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వ హయాంలోనే ఒబెరాయ్, ఇన్ ఆర్బిట్‌మాల్ వంటి దిగ్గజ సంస్థల నిర్మాణాలకు భూమి పూజ జరిగింది.

ఆ జోష్ ఎక్కడ?

ఈ ప్రాజెక్టులు ప్రారంభమయ్యే సమయానికి ప్రభుత్వం మారిపోవడం, వచ్చిన కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై కనీసం దృష్టి సారించకపోవడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీఐఎస్‌లో జరిగిన టూరిజం ఒప్పందాలపై 100 రోజులు గడిచినా ఎలాంటి చలనం లేదు. ఇటీవల జిల్లా అధికారులు ఒప్పందాలకు సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించారు. **దీనిపై స్పందించిన టూరిజం ఉన్నతాధికారులు.. వడపోత** పేరుతో కాలక్షేపం చేస్తున్నారు. ఇవి గ్రౌండింగ్ అయితే వైఎస్సార్ సీపీకి పేరొస్తుందనే ఉద్దేశంతో కొత్త ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. మరోవైపు భూ కేటాయింపులు జరిగితే ప్రాజెక్టులు పట్టాలెక్కించేందుకు సిద్ధంగా ఉన్నామంటూ పలు సంస్థలు ప్రభుత్వం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాయి. ప్రభుత్వం రాజకీయాలు పక్కన పెట్టి టూరిజంపై దృష్టి సారిస్తే.. ఉమ్మడి విశాఖ జిల్లా మరింతగా అభివృద్ధి చెందుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



వీఎంఆర్‌డీఏ పర్యాటక ప్రాంతాల్లో ఉచిత ప్రవేశం

విశాఖ సిటీ: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వీఎంఆర్‌డీలో పరిధిలోని పర్యాటక పార్కులు, మ్యూజియాల్లో ఉచిత ప్రవేశం ఉంటుందని వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ తెలిపారు. వైఎస్సార్ సెంట్రల్ పార్క్, కైలాసగిరి, తెలుగు మ్యూజియం, సబ్‌మెరైన్ మ్యూజియం, టీయూ–142, సీ–హారియర్ మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్కు వంటి సందర్శన స్థలాల్లో ప్రవేశాలకు ఎటువంటి టికెట్ల వసూలు చేయమని కమిషనర్ వెల్లడించారు.

కొత్త ప్రాజెక్టులపై దృష్టి



విశాఖ వచ్చే టూరిస్టులకు సరికొత్త పర్యాటకాన్ని పరిచయం చేసేందుకు కృషి చేస్తున్నాం. 2023లో ఏకంగా 1.71 కోట్ల మంది పర్యాటకులు విశాఖ అందాలను ఆస్వాదించారు. పర్యాటకులకు వారి అభిరుచులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సాగరతీరంలో అడ్వెంచర్ టూరిజంనకు త్వరలోనే శ్రీకారం చుడతాం.

– శ్రీనివాస్‌పాణి, రీజినల్ డైరెక్టర్, పర్యాటక శాఖ

నేడు చిల్డ్రన్ ఎరీనాలో వేడుకలు

మహారాణిపేట: సిరిపురంలోని వీఎంఆర్డీఏ **చిల్డ్రన్ ఎరీనాలో** శుక్రవారం ప్రపంచ పర్యాటక **దినోత్సవం నిర్వహిస్తున్నట్లు** కలెక్టర్ ఎం.ఎన్.**హరేందిర ప్రసాద్** తెలిపారు. టూరిజం–పీస్ **థీమ్‌తో ఉదయం** 6 గంటలకు బీచ్‌రోడ్‌లో **టూరిజం వాక్ జ**రుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు వివిధ అంశాలపై పోటీలు ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం చిల్డ్రన్ ఎరీనాలో విద్యార్థులు, కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు.

కొత్త అందాలను పరిచయం చేస్తాం



పర్యాటక రంగంపై ప్రజల్లో అభిరుచి పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విభిన్న పోటీలు నిర్వహిస్తున్నాం. సీఎంఆర్ సెంట్రల్, రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్టులో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశాం. ఉమ్మడి విశాఖ జిల్లాలోని అద్భుతమైన టూరిజం ప్రాంతాల చిత్రాలను ప్రదర్శించాం. పర్యాటకులకు అవసరమైన కొత్త అందాలను పరిచయం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

– జ్ఞానవేణి, జిల్లా టూరిజం అధికారి

సెయిల్‌లో విలీనమే సరైన పరిష్కారం

సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్ర ఉక్కు మంత్రిని కలిసేందుకు అఖిలపక్షం ఏర్పాటుకు నిర్ణయం

జీవీఎంసీ కౌన్సిల్‌లో తీర్మానం

- ముందు తీర్మానానికి అంగీకరించని టీడీపీ కార్పొరేటర్లు
- టేబుల్ అజెండాలో పెట్టొద్దంటూ అడ్డగింత
- వైఎస్సార్‌సీపీ, సీపీఎం, సీపీఐ కార్పొరేటర్ల పట్టుతో దిగొచ్చిన కూటమి సభ్యులు
- కౌన్సిల్‌లో 81 అంశాలకు ఆమోదం, ఒకటి వాయిదా, ఒకటి తిరస్కరణ



స్టీల్‌ప్లాంట్‌పై తీర్మానాన్ని అజెండాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ, వామపక్ష పార్టీల సభ్యులు



కౌన్సిల్ సమావేశంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖ సిటీ : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం విషయంలో ఎట్టకేలకు కూటమి కార్పొరేటర్లు దిగొచ్చారు. స్టీల్‌ప్లాంట్ అంశాన్ని టేబుల్ అజెండాలో చేర్చాలని వైఎస్సార్‌సీపీ, వామపక్ష పార్టీల కార్పొరేటర్లు కోరినప్పటికీ.. కూటమి సభ్యులు అడ్డుతగులుతూ వచ్చారు. దీంతో కౌన్సిల్ సమావేశం మూడు రోజుల పాటు నిర్వహించాల్సి వచ్చింది. మూడో రోజు కూడా టేబుల్ అజెండాలో చివరి అంశంగా స్టీల్‌ప్లాంట్‌ను చేర్చినప్పటికీ.. దానిపై చర్చించేందుకు చివరి క్షణం వరకు తటపటాయించారు. మిగిలిన పార్టీల సభ్యులంతా గట్టిగా పట్టుబట్టడంతో కూటమి కార్పొరేటర్లు దిగొచ్చారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని కోరుతూ సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కలిసేందుకు అఖిలపక్షం ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. వరుసగా మూడో రోజు గురువారం జీవీఎంసీలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవ్వాల్సి ఉండగా సభ్యులెవరూ హాజరుకాలేదు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది.

లైఫ్‌గార్డులను ఆప్కోస్‌లోకి తీసుకోవాలి

బీచ్ స్విమ్మర్లు/లైఫ్‌గార్డుల సేవలను మరో ఏడాది పాటు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వినియోగించుకునేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ అంశంపై వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ 47 మంది లైఫ్‌గార్డులు తమ ప్రాణాలను తెగించి సముద్ర కెరటాల్లో చిక్కుకున్న అనేక మందిని రక్షించారని, వారికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వలేదని తెలిపారు. వారిని ఆప్కోస్‌లో విలీనం చేస్తే సరైన సమయంలో జీతాలు అందుతాయన్నారు. దీనికి మిగిలిన పార్టీల సభ్యులు అంగీకారం తెలిపారు. ఆప్కోస్‌లో విలీనం చేయడం ప్రభుత్వ పరిధిలో అంశమని, వారికి ప్రతి నెలా జీతాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ సంపత్‌కుమార్ హామీ ఇచ్చారు.

ఆస్తి పన్ను అక్రమాలపై చర్యలేవి?

జీవీఎంసీలో పొరుగు సేవల ఉద్యోగులకు ఆప్కోస్ ద్వారా వేతనాలు చెల్లించే అంశాన్ని ఆమోదం తెలిపినప్పటికీ.. అందులో డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ పేరుతో పనిచేస్తున్న వారిపై సభ్యులు పలు ఆరోపణలు చేశారు. వీరు జోనల్ కమిషనర్ కార్యాలయాల్లో జెడ్సీల లాగిన్ ద్వారా ఆస్తి పన్నుల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు డాక్యుమెంట్లో ఆస్తి పన్నులు వేయడంతో పాటు, రికార్డుల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని చెప్పారు. ప్రధానంగా కోవిడ్ సమయంలో జోన్–8 కార్యాలయంలో ఎక్కువగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఆ సమయంలో ప్రపంచమంతా సెలవులో ఉంటే.. అప్పటి జోనల్ కమిషనర్ సింహాచలం మాత్రం పనిచేశారని, అందుకు ఆస్తి పన్నుల విషయంలో చేసిన మార్పులు, చేర్పులే నిదర్శనమని వివరించారు. దీనిపై విచారణ చేయాలని గత కౌన్సిల్‌లోనే చెప్పినప్పటికీ.. ఇప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. దీనిపై కమిషనర్ సంపత్‌కుమార్ సమాధానమిస్తూ.. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, దేవదాయ శాఖ అధికారులతో 30 నుంచి 45 రోజుల్లో విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

యూజర్ చార్జీలు, ఆస్తి పన్ను తగ్గింపు రగడ

అజెండాను ప్రారంభించాలని మేయర్ చెప్పినప్పటికీ.. సీపీఐ, సీపీఎం ఫ్లోర్‌లీడర్లు యూజర్ ఛార్జీల రద్దు, ఆస్తి పన్ను తగ్గింపు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసేందుకు టేబుల్ అజెండాలో పెట్టాలని మేయర్‌ను కోరారు. దీనికి మేయర్ అంగీకరించి అధికారులకు ఆదేశించారు. దీనిపై కూటమి పార్టీ కార్పొరేటర్లు అడ్డుతగిలారు. ముందుగా స్టీల్‌ప్లాంట్ అంశంపై చర్చించడానికి కూడా అంగీకరించలేదు. తీర్మానం చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అలాగే చెత్తపై యూజర్ ఛార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని, మళ్లీ కౌన్సిల్‌లో తీర్మానం చేయాల్సిన అవసరం లేదని వాదించారు. దీనిపై వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు స్పందిస్తూ.. రద్దు చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేస్తే చూపించాలని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పలేని కూటమి సభ్యులు ఒక్కసారిగా రెచ్చిపోయారు. అధికారంలోకి వచ్చాక చెత్త పన్ను వసూలు చేయడం లేదని చెప్పుకొచ్చారు. దీనిపై వైఎస్సార్ సీపీ, సీపీఎం, సీపీఐ పార్టీల సభ్యులు కల్పించుకొని జీవో ఇవ్వని పక్షంలో భవిష్యత్తులో మళ్లీ వసూలు చేసే అవకాశం ఉంటుందని, అందుకే కౌన్సిల్‌లో తీర్మానం చేసి పంపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆస్తి పన్నును 0.13 శాతం నుంచి 0.1కు తగ్గించాలని మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు కోర్టు పరిధిలో ఉన్నాయని, అజెండాల్లో పెట్టి తీర్మానం చేస్తే కోర్టు ధిక్కరణ అవుతుందని టీడీపీ కార్పొరేటర్లు బుకాయించే ప్రయత్నం చేశారు. అయితే ఆస్తి పన్ను తగ్గించే అధికారం కౌన్సిల్‌కు ఉందని, ఇది కోర్టు ధిక్కరణ కిందకు రాదని వామపక్ష పార్టీల సభ్యులు చెప్పినప్పటికీ కూటమి కార్పొరేటర్లు అంగీకరించలేదు.

81 అంశాలకు ఆమోదం

కౌన్సిల్ సమావేశంలో ప్రధాన అజెండాతో పాటు అనుబంధ, టేబుల్ అజెండాతో కలిసి మొత్తం 83 అంశాలపై చర్చించారు. వీటిలో 81 అంశాలను ఆమోద ముద్ర వేశారు. జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంలో ఈఈగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కె.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్‌బాబును తిరిగి నియమించే అంశాన్ని సభ్యులు తిరస్కరించారు. అలాగే 62వ వార్డు త్రినాథపురం జంక్షన్ నుంచి గాజువాక–సింధియా ప్రధాన రహదారిలో దుర్గానగర్ పంప్ హౌస్ వరకు ఇప్పటికే ఉన్న బీటీ రోడ్డు విస్తరణ అంచనాకు పరిపాలన ఆమోదాన్ని వాయిదా వేశారు.

జీతాల పెంపుపై ఆంక్షలు

నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బందికి వేతనాలు పెంచాలని సభ్యులు కోరారు. కనీసం వేతనాలు ఇవ్వకుండా వారితో పనిచేయించుకోవడం సమంజసం కాదని చెప్పారు. మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యునికి అవుట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం ఇవ్వకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ సంపత్‌కుమార్ సమాధానమిస్తూ 61 మంది చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. వారందరికీ త్వరలోనే ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నీటి సరఫరా విభాగం పనిచేస్తున్న వారికి ఆప్కోస్ తరహా వేతనాలు ఇవ్వడం కుదరదని, అదనపు ఆర్థిక భారం విషయంలో ఆంక్షలు ఉన్నాయని తెలిపారు. దీనిపై కౌన్సిల్ తీర్మానం చేస్తే దాన్ని ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

ప్రజాదర్బార్‌కు వినతులు

మహారాణిపేట: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్‌ను పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరారు. గురువారం నగర టీడీపీ కార్యాలయంలో మంత్రి లోకేష్ ప్రజా దర్బార్ నిర్వహించి పలువురు నుంచి వినతులు స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న విదేశీ విద్యా దీవెన నిధుల్ని విడుదల చేయాలని అర్జీదారులు కోరారు. రష్యాలో వైద్య విద్య అభ్యసిస్తున్న తమ పిల్లలకు ఎన్టీఆర్ విదేశీ విద్యాదీవెన, బీసీ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మంజూరు చేయాలని కొందరు తల్లిదండ్రులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగానికి సంబంధించి ఎన్నో బకాయిలు పెట్టిందని, వాటిని తీర్చుకుంటూ వస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల ఉత్తరాంధ్ర పర్యటన ముగించుకుని మంత్రి లోకేష్ గురువారం సాయంత్రం విజయవాడ బయలుదేరారు. విశాఖ విమానాశ్రయంలో పలువురు నేతలు ఆయనకు వీడ్కోలు పలికారు.

లోకేష్ పర్యటనలో పోలీసుల పాట్లు

విశాఖ సిటీ: రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖ పర్యటనలో పోలీసులకు చుక్కలు కనిపించాయి. బ్రేక్‌లు, షిఫ్టులు లేకుండా రెండు రోజులు లోకేష్‌కు ఎస్కార్ట్‌గా ఉంటూ పాట్లు పడ్డారు. కనీసం తిండి, నిద్ర లేకపోవడంతో విసుగెత్తిపోయారు. రెండు రోజుల పర్యటన కోసం మంత్రి లోకేష్ బుధవారం ఉదయం 9 గంటలకు విశాఖకు వచ్చారు. ఆయన భద్రత, ఎస్కార్ట్ కోసం భారీగా పోలీసులను వినియోగించారు. విశాఖ విమానాశ్రయం వద్ద ఆయన కోసం రెండు గంటలు ముందుగానే పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి నోవోటెల్‌లో జరిగిన సీఐఐ సదస్సుకు మంత్రి హాజరయ్యారు. తిరిగి సాయంత్రం కాపులుప్పాడలో అదాని డేటా సెంటర్‌కు ఇచ్చిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఇలా బుధవారం రాత్రి 11.30 వరకు మంత్రి లోకేష్ వెనుక ఎస్కార్ట్ సిబ్బంది విధులు నిర్వర్తించాల్సి వచ్చింది. తిరిగి అదే సిబ్బందిని గురువారం తెల్లవారుజాము 5 గంటలకే మళ్లీ విధుల్లోకి రావాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సిబ్బంది మళ్లీ తెల్లవారుజాము నుంచి సాయంత్రం లోకేష్ వెళ్లినంత వరకు ఎస్కార్ట్, బందోబస్తు విధులు నిర్వర్తించారు. రెండు రోజులు విరామం గానీ, షిఫ్టులు గానీ లేకుండా విధులు అప్పగించడం పట్ల సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే తమ ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు.

సింహగిరికి లోకేష్.. గంటా డుమ్మా!

- ఎంపీ భరత్‌కి లోకేష్‌తో సమానంగా మర్యాదలు
- పల్లా శ్రీనివాస్, గణబాబుకు మర్యాదలు అంతంత మాత్రమే

సింహాచలం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి హోదాలో నారా లోకేష్ తొలిసారి శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దర్శనానికి సింహగిరికి వచ్చారు. అయితే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. తన నియోజకవర్గంలోని సింహాచలంనకు టీడీపీ అధినేత కుమారుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ వస్తే ఆయనకు స్వాగతం పలికేందుకు కనీసం గంటా రాలేదు. గడిచిన 10 రోజుల్లో గంటా మూడుసార్లు సింహగిరికి వచ్చారు. సింహగిరిపై పవిత్రోత్సవాలు జరుగుతున్నప్పుడు ఈ నెల 16న స్వామిని దర్శించుకున్నారు. ఈ నెల 21న లడ్డూల నాణ్యత పరిశీలనకు వచ్చి హడావుడి చేశారు. ఈ నెల 24న జరిగిన శాంతి హోమంలో పాల్గొన్నారు. అయితే లోకేష్ పర్యటనకు డుమ్మా కొట్టడంపై పలువురు చర్చించుకున్నారు. కాగా.. లోకేష్‌తో సమానంగా ఎంపీ భరత్‌కి ఆలయ మర్యాదలు దక్కడంపైనా చర్చ సాగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు లోకేష్ వెంటే ఉన్నప్పటికీ.. వారికి మర్యాదలు దక్కకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద లోకేష్‌తో సమానంగా ఎంపీ భరత్‌కి అధికారులు దండలు వేశారు. అంతరాలయంలో పూజ అనంతరం లోకేష్‌తో సమానంగా భరత్‌కు పరివేష్టం చుట్టారు. కానీ పల్లా శ్రీనివాస్, గణబాబుకు ఆ స్థాయి మర్యాదలు దక్కలేదు. వీరిద్దరూ బీసీ నేతలు కావడం వల్లే ఈ విధంగా చేశారన్న విమర్శలు వెల్లువెత్తాయి.



బేడా మండపంలో దండలతో ప్రదక్షిణ చేస్తున్న మంత్రి లోకేష్, విశాఖ ఎంపీ భరత్

కుమ్మేసిన వర్షం





రంగు మారిన సముద్రం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనంతో గురువారం నగరంలో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వరద నీరు చేరడంతో సముద్రం రంగు మారింది.

సాక్షి ఫొటోగ్రాఫర్‌కు 'టూరిజం' అవార్డు



ఎండీ నవాజ్

సాక్షి, విశాఖపట్నం: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా టూరిజం కౌన్సిల్ నిర్వహించిన ఛాయాచిత్రాల పోటీల్లో 'సాక్షి' ఫొటోగ్రాఫర్ ఎండీ నవాజ్ తీసిన చిత్రానికి మొదటి బహుమతి లభించింది. కలెక్టర్ హరేందిర ప్రసాద్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న డీటీసీ విశాఖ ఆధ్వర్యంలో టూరిజం అండ్ పీస్ పేరిట ఛాయాచిత్రాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 'ఫేసెస్ ఆఫ్ పీస్' విభాగంలో సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా ఎండీ నవాజ్ తీసిన చిత్రం మొదటి బహుమతికి ఎంపికైంది. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శుక్రవారం జరిగే వేడుకల్లో ఆయన ఈ అవార్డును స్వీకరించనున్నారు.

వరద బాధితులకు కో-ఆపరేటివ్ బ్యాంకు రూ. 25 లక్షల విరాళం



సీఎం చంద్రబాబుకు చెక్కు అందిస్తున్న విశాఖ కో ఆపరేటివ్ బ్యాంకు ప్రతినిధులు

సీతమ్మధార: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ రూ.25 లక్షలు విరాళంగా అందించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్(రూ.25లక్షలు)తో పాటు మరో 13 అర్బన్ బ్యాంకులు రూ.52.90 లక్షలు సహాయంగా అందించాయి. ఈ మొత్తాన్ని చెక్ రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ కార్యదర్శి చలసాని రాఘవేంద్రరావు, అధ్యక్షుడు చిట్టూరి రవీంద్ర, ఉపాధ్యక్షుడు ఎస్.కె.అబ్దుల్ జీలాని, ఇతర ప్రతినిధులు అందజేశారు.

ఔనా.. మరి ప్రమాదాలెందుకో?

ఫార్మా కంపెనీల ప్రతినిధులు: మేడం.. మా జిల్లా అధికారులు అద్భుతం. ఫ్యాక్టరీలో ఏ చిన్న పొరపాటు ఉన్నా ఒప్పుకోరు. ప్రతి నిబంధనని పక్కాగా పాటించాలని హెచ్చరిస్తూనే ఉంటారు. ఫ్యాక్టరీస్ విభాగం, ఏపీఐఐసీ, బాయిలర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు.. ఇలా ప్రతి విభాగాల అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారండీ.

వసుధా మిశ్రా: అవునా.. నిజంగానా.? అంత అద్భుతంగా ఉంటే.. మీరు అంత పక్కాగా నిబంధనలు పాటిస్తుంటే ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయో.? మీరు చెప్పింది మీకైనా నమ్మశక్యంగా ఉందా.? ఇలాంటి మాటలు ఇంక ఆపండి. ఇకపై ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రతి నిబంధన తప్పకుండా పాటించండి.

ఇదీ.. ప్రభుత్వం నియమించిన హైలెవల్ కమిటీకి, ఫార్మా కంపెనీల ప్రతినిధులకు మధ్య జరిగిన సంభాషణ.



మాట్లాడుతున్న హైలెవల్ కమిటీ చైర్‌పర్సన్ వసుధా మిశ్రా, కలెక్టర్ విజయ కృష్ణన్

- ఫార్మా కంపెనీ ప్రతినిధుల మాటలకు నివ్వెరపోయిన హైలెవల్ కమిటీ
- జిల్లా అధికారులు అద్భుతమన్న కంపెనీ ప్రతినిధులు
- అబద్ధాలెలా చెప్పగలుగుతున్నారంటూ చైర్‌పర్సన్ చురకలు

సాక్షి, విశాఖపట్నం: ఫార్మా ప్రమాదాల్ని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హైలెవల్ కమిటీ బృందం జిల్లాలో ఉన్న పలు సెజ్‌ల్లో పర్యటించింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వసుధా మిశ్రా నేతృత్వంలో పర్యటించిన బృందం అచ్యుతాపురం, పరవాడ సెజ్‌ల్లో ఫార్మా కంపెనీల్ని పరిశీలించింది. ఈ సందర్భంగా లారస్ ల్యాబ్స్ యూనిట్-2లోని సమావేశ మందిరంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఫార్మా కంపెనీల ప్రతినిధులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల ఎసైన్షియా, సినర్జీ కంపెనీల్లో జరిగిన ప్రమాదాల గురించి అధికారులు వివరించారు. అనంతరం ఫార్మా సంస్థల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఫార్మా ప్రతినిధులు ఆయా ప్రభుత్వ విభాగాల అధికారుల గురించి ప్రస్తావిస్తూ.. వారంతా అద్భుతంగా పనిచేస్తున్నారంటూ కితాబిచ్చారు. దీనిపై కమిటీ చైర్‌పర్సన్ వసుధా మిశ్రా స్పందిస్తూ.. అంత అద్భుతంగా పనిచేస్తే.. ప్రమాదాలు వెంటవెంటనే ఎందుకు జరిగాయని ప్రశ్నించారు. దీంతో ఫార్మా కంపెనీల ప్రతినిధులు మౌనం దాల్చారు. మిశ్రా మాట్లాడుతూ ప్రస్తుతం కమిటీ వచ్చింది.. భవిష్యత్తులో మరో ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధ్యయనం చెయ్యడానికనీ.. అలాంటప్పుడు ప్రమాదానికి గల కారణాలు, చోటుచేసుకున్న వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు అబద్ధాలు చెప్పేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. క్షేత్ర స్థాయిలో అసలు ఏం జరుగుతోందో.. ప్రతి ఒక్కరూ నిజాయితీగా చెబితేనే.. మరో ప్రమాదం జరగకుండా నివారించి.. కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించగలమన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఏ విభాగం .. ఎలా పనిచేస్తుందో తమ విచారణలో తేలుతుందని చైర్‌పర్సన్ మిశ్రా స్పష్టం చేశారు. పరిశ్రమల పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి ఫార్మా యాజమాన్యాలు పూర్తిగా సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో హై లెవెల్ కమిటీ కన్వీనర్, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చంద్రశేఖర్ వర్మ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎవి పటేల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్ ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ రాఘవన్ (ఐఐటి చెన్నై), ఆర్డీవో చిన్నికృష్ణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ హరి ప్రసాద్, ఇండస్ట్రీస్ జీఎం శ్రీధర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పండగల వేళ పలు రైళ్లకు అదనపు కోచ్‌లు

తాటిచెట్లపాలెం: దసరా, దీపావళి పండగల సందర్భంగా పలు రైళ్లకు తాత్కాలికంగా కోచ్‌లను జతచేస్తున్నట్లు సీనియర్ డీసీఎం సందీప్ తెలిపారు.

- భువనేశ్వర్-కేఎస్ఆర్ బెంగళూరు(18463)ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 2, 11వ తేదీల్లో, కేఎస్ఆర్ బెంగళూరు-భువనేశ్వర్(18464)ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 3, 12వ తేదీల్లో ఒక స్లీపర్ కోచ్..
- భువనేశ్వర్-తిరుపతి(22871) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 6 నుంచి నవంబరు 10 వరకు, తిరుపతి-భువనేశ్వర్(22872) సూపర్‌ఫాస్ట్‌కు అక్టోబరు 7 నుంచి నవంబరు 11 వరకు (రైలు నడిచే రోజుల్లో) ఒక జనరల్ సెకండ్ సిట్టింగ్ కోచ్..
- భువనేశ్వర్-పుణే (22882) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 1 నుంచి నవంబరు 5వ తేదీ వరకు, పుణే-భువనేశ్వర్(22881) సూపర్‌ఫాస్ట్‌కు అక్టోబరు 3 నుంచి నవంబరు 7వ తేదీ వరకు ఒక జనరల్ సెకండ్ సిట్టింగ్ కోచ్..
- సంబల్‌పూర్-నాందేడ్ (20809) నాగావళి ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 4 నుంచి 28వరకు, నాందేడ్-సంబల్‌పూర్ (20810) నాగావళి ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 5 నుంచి 29 వరకు ఒక థర్డ్ ఏసీ, ఒక స్లీపర్ క్లాస్ కోచ్
- సంబల్‌పూర్-ఈరోడ్ (08311) స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 2 నుంచి 30వ తేదీ వరకు, ఈ రోడ్-సంబల్‌పూర్ (08312) స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 4 నుంచి నవంబరు 1వ తేదీ వరకు ఒక థర్డ్ ఏసీ, ఒక స్లీపర్ క్లాస్ కోచ్...
- విశాఖపట్నం-కిరండూల్-విశాఖపట్నం (08551/08552) పాసింజర్ స్పెషల్‌కు అక్టోబరు 1 నుంచి 31వ తేదీ వరకు ఒక స్లీపర్ క్లాస్ కోచ్
- విశాఖపట్నం-గుణుపూర్-విశాఖపట్నం (08522/08521) పాసింజర్ స్పెషల్‌కు అక్టోబరు 1 నుంచి 31వ తేదీ వరకు ఒక స్లీపర్ క్లాస్ కోచ్
- భువనేశ్వర్-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (12830) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 3 నుంచి నవంబరు 14వ తేదీ వరకు, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-భువనేశ్వర్ (12829) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 4 నుంచి నవంబరు 15వ తేదీ వరకు ఒక జనరల్ సెకండ్ సిట్టింగ్ కోచ్
- భువనేశ్వర్-ఎస్ఎంవీటి బెంగళూరు (12845) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 6 నుంచి నవంబరు 17వ తేదీ వరకు, ఎస్ఎంవీటి బెంగళూరు-భువనేశ్వర్(12846) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 7 నుంచి నవంబరు 18వ తేదీ వరకు ఒక జనరల్ సెకండ్ సిట్టింగ్ కోచ్
- భువనేశ్వర్-పుదుచ్చేరి (12898) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 1 నుంచి నవంబరు 12వ తేదీ వరకు, పుదుచ్చేరి-భువనేశ్వర్(12846) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 2 నుంచి నవంబరు 13వ తేదీ వరకు ఒక జనరల్ సెకండ్ సిట్టింగ్ కోచ్..
- భువనేశ్వర్-రామేశ్వరం (20896) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 4 నుంచి నవంబరు 15వ తేదీ వరకు, రామేశ్వరం-భువనేశ్వర్(20895) ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 6 నుంచి నవంబరు 17వ తేదీ వరకు ఒక జనరల్ సెకండ్ సిట్టింగ్ కోచ్‌ను జత చేస్తున్నారు.

15 దేశాలు.. 160 పరిశోధన పత్రాలు

సెంచూరియన్ వర్సిటీలో అంతర్జాతీయ సమావేశం



సెంచూరియన్ వర్సిటీలో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యఅతిథులు

పర్లాకిమిడి: ఒడిశాలోని పర్లాకిమిడి సమీపంలోని ఆర్.సీతాపురంలో సెంచూరియన్ వర్సిటీ క్యాంపస్‌లో గురువారం వికసిత్ భారత్, వినూత్న వ్యాపారం, వ్యవసాయం, టెక్నాలజీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వనరుల నిర్వాహణపై అంతర్జాతీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ బినోద్ ఆత్రేయ (నేపాల్), ఓఆర్ఎస్ఏ. (భువనేశ్వర్) డాక్టర్ రబినారాయణ సుబుద్ధి, ప్రొఫెసర్ మోనీ మడస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ అంశాలపై దేశ విదేశాలకు చెందిన నిష్ణాతులు కూలంకషంగా మాట్లాడారు. రెండురోజుల ఈ సదస్సుకు సెంచూరియన్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ సుప్రియా పట్నాయక్ అధ్యక్షత వహించారు. సదస్సులో 15 దేశాల నుంచి 160 పరిశోధన పేపర్లు అందినట్లు డాక్టర్ రబినారాయణ సుబుద్ధి తెలిపారు. సదస్సులో ఎం.ఎస్.స్వామినాథన్ వ్యవసాయ విద్యాలయం విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

ఇండియన్ బ్యాంక్ సీతమ్మధార శాఖ, డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.ఎంఐజి-23, సీతమ్మధార, ఎచ్‌బి లే అవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

సవరణ

తేదీ.25.09.2024న ఈ దినపత్రిక యందు ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటనలో (ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర క్యాష్యూ నట్ ఇండస్ట్రీ, ప్రొప్రైటర్: శ్రీ కిల్లాడి దేముడు) యొక్క ఆస్తి వివరములలో ఆస్తి - 1 యొక్క రిజర్వు ధర : రూ.52.27 లక్షలు, ధరావత్తు : రూ.5.23 లక్షలు మరియు ఆస్తి - 3 యొక్క రిజర్వు ధర: రూ.37.12 లక్షలు, ధరావత్తు : రూ.3.71 లక్షలు మరియు ఆస్తి - 5 యొక్క రిజర్వు ధర : రూ.42.88 లక్షలు, ధరావత్తు : రూ.4.30 లక్షలు అని తప్పుగా ప్రచురించబడినది. **దయచేసి ఆస్తి - 1 యొక్క రిజర్వు ధర : రూ.42.88 లక్షలు, ధరావత్తు : రూ.4.30 లక్షలు మరియు ఆస్తి - 3 యొక్క రిజర్వు ధర : రూ.52.27 లక్షలు, ధరావత్తు: రూ.5.23 లక్షలు మరియు ఆస్తి - 5 యొక్క రిజర్వు ధర : రూ.37.12 లక్షలు, ధరావత్తు : రూ.3.71 లక్షలు** గా మార్చి చదువుకోగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు.

సం/- అధీకృత అధికారి

నేటి నుంచి జాబ్ మేళా

మురళీనగర్: కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎంఏవీ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కె.నారాయణరావు తెలిపారు. 27 శుక్రవారం నిర్వహించే జాబ్‌మేళాలో పోకారం ఇంజినీర్డ్ స్టోన్ కంపెనీ డిప్లమో ఇంజినీర్ ట్రైనీ, గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీ పోస్టులను భర్తీ చేయనుంది. డిప్లమో లేదా బి.టెక్ మెకానిక్ అండ్ మెకట్రానిక్స్ కోర్సులు చేసిన 19 నుంచి 25 ఏళ్ల లోపు అభ్యర్థులు ఇంటర్వ్యూలకు అర్హులు. ఎంపికైన వారికి స్టైఫండ్‌గా రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు చెల్లిస్తారు. రెండేళ్ల పాటు ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తారు. మేకాగుడా, షాద్‌నగర్, హైదరాబాద్‌లో పని చేయాల్సి ఉంటుంది.

- రుషికొండ ఐటీ పార్కులోని ఏసీఎస్ హెల్త్ కేర్ సంస్థలో వాయిస్ ప్రాసెస్(ఏఆర్ కాలర్) ఉద్యోగానికి డిగ్రీ చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి నెలకు రూ.13వేల జీతంతో పాటు ప్రయాణ భత్యంగా రూ.3 వేలు చెల్లిస్తారు. మహిళా ఉద్యోగులకు క్యాబ్ సౌకర్యం ఉంటుంది.
- అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్ అండ్ ఫార్మసీ ట్రైనీ ఉద్యోగానికి 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్ఏడీ, గాజువాక, గోపాలపట్నం, కంచరపాలెం, అక్కిరెడ్డిపాలెం, లక్కిడాంలో పని చేయాల్సి ఉంటుంది. వివరాలకు 99487 68778లో సంప్రదించవచ్చు.
- 28న మేథా సెర్వో డ్రైవ్స్ కంపెనీలో టెక్నికల్ అసిస్టెంట్ ట్రైనీల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ డిప్లమో పూర్తి చేసి 70 శాతం మార్కులు సాధించి 2023, 2024లో పాస్ అవుట్ అయిన వారు అర్హులు. ఎంపికైన వారు హైదరాబాద్‌లోని యూనిట్‌లో పని చేయాల్సి ఉంటుంది. రూ.2.90లక్షల వార్షిక ప్యాకేజీ చెల్లిస్తారు.

ప్రతిభా ప్రహ్లాద్‌కు వైశాఖీ జీవన సాఫల్య పురస్కారం



ప్రతిభా ప్రహ్లాద్(ఫైల్)

మద్దిలపాలెం: ప్రఖ్యాత నాట్య కళాకారిణి ప్రతిభా ప్రహ్లాద్ 'వైశాఖీ జీవన సాఫల్య పురస్కారం-2024'కు ఎంపికయ్యారు. నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆమెకు ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో 16వ అఖిల భారత శాస్త్రీయ నృత్యోత్సవం పేరిట 'వైశాఖీ నృత్యోత్సవాలు' జరగనున్నాయి. తొలి రోజు సుప్రసిద్ధ భరతనాట్య, కూచిపూడి నాట్యకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రతిభా ప్రహ్లాద్‌ను వైశాఖీ జీవన సాఫల్య పురస్కారంతో గౌరవిస్తున్నట్లు అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిన రంగ విక్రమ్ కుమార్ తెలిపారు. ఆమె దేశంలో 3 వేలకు పైగా భరతనాట్య ప్రదర్శనలు, దాదాపు 85 దేశాల్లో భారతీయ నృత్య ప్రదర్శనలు చేసి అరుదైన ఘనతకు సొంతం చేసుకున్నారు. ఫోరం ఫర్ ఆర్ట్ బియాండ్ బోర్డర్స్ పేరుతో ప్రసిద్ధి పొందిన ఫౌండేషన్ వ్యవస్థాపక మేనేజింగ్ ట్రస్టీ ఆమె.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట రూ.75 కోట్ల మోసం!

నిందితుడి అరెస్ట్

అల్లిపురం: ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట భారీ మోసానికి పాల్పడిన ఒకరిని గాజువాక పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు, గాజువాకకు చెందిన బాధితుడు తెలిపిన వివరాలివీ.. గాజువాక, వినాయకనగర్ ప్రాంతానికి చెందిన నాదెళ్ల శ్రీనివాసరావుతో బాధితుడికి పరిచయం ఏర్పడింది. ఆరేళ్లుగా వినాయకనగర్, వుడాకాలనీలో ఏంజెల్ బ్రోకింగ్ కార్యాలయాన్ని నడుపుతున్నానని శ్రీనివాసరావు తనను తాను పరిచయం చేసుకున్నాడు. బాధితుడితో రెండు స్కీముల్లో రూ.లక్ష, రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టించి కొన్ని నెలల పాటు అధిక లాభాలు చూపించాడు. ఇంకా ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి బాధితుడిని నమ్మించాడు. దీంతో బాధితుడు తన భార్య ధనలక్ష్మి ఖాతా నుంచి రూ.10 లక్షలను శ్రీనివాసరావు ఖాతాకు పంపాడు. అలాగే శ్రీనివాసరావుకు చెందిన మరో ఖాతాకు డబ్బులు పంపాడు. అయితే ఈ మొత్తం బాధితుడికి తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. ఈ మొత్తం తిరిగి ఇవ్వాలని బాధితుడు శ్రీనివాసరావుపై ఒత్తిడి తేవడంతో అతను హెచ్‌డీఎఫ్‌సీ ఖాతాకు చెందిన చెక్కును, రూ.5 లక్షల ప్రామిసరీ నోటును ష్యూరిటీగా బాధితుడికి ఇచ్చాడు. ఈ విధంగా ఎస్ఎస్ఆర్ ట్రేడర్స్ డీల్ శేఖర్ పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి.. దాని ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పంజాబ్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన 360 మందితో పెట్టుబడి పెట్టించాడు. వారి వద్ద నుంచి రూ.75కోట్ల మేర వసూలు చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు గాజువాక ఆర్కే ఆస్పత్రి వద్ద ఈ నెల 21న నిందితుడిని అదుపులో తీసుకున్నారు. గురువారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

విజేతలు తూర్పు, ఉత్తర రైల్వే బాక్సర్లు

ముగిసిన రైల్వే మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్

విశాఖ స్పోర్ట్స్: ఆల్ ఇండియా అంతర రైల్వే మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో తూర్పు రైల్వే, ఉత్తర రైల్వే జట్ల బాక్సర్లు ఆధిపత్యం చాటారు. తూర్పు రైల్వేకు చెందిన అంజలి, అనుపమ, ఉత్తర రైల్వేకు చెందిన ప్రాచీ విజేతలుగా నిలిచారు. 75 కిలోల వెయిట్ కేటగిరీలో వాయవ్య రైల్వేకు చెందిన సీమా ఫైనల్స్ పోటీ నుంచి తప్పుకోవడంతో ముస్కాన్(ఉత్తర రైల్వే)ను విజేతగా ప్రకటించారు. తూర్పు కోస్తా రైల్వే, వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో రైల్వే గ్రౌండ్స్ ప్రాంగణంలో జరుగుతున్న మహిళా బాక్సింగ్ చాంపియన్ పోటీలు గురువారంతో ముగిసాయి. ఆతిథ్య జట్టు తూర్పు కోస్తా రైల్వే తరఫున ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత ఎస్.ఉష, ఆసియన్ చాంపియన్ మోనికా సౌను ఆశించిన స్థాయిలో రాణించలేదు. మిగతా రైల్వేజోన్ల తరఫున పాల్గొన్న అర్జున అవార్డు గ్రహీత సోనియా లాథేర్, యూత్ వరల్డ్ చాంపియన్ శశి చోప్రా చతికిలపడ్డారు. వరల్డ్ చాంపియన్ మెడలిస్టులు పోనియా చాహెల్, మంజురాణి, యూత్ వరల్డ్ చాంపియన్లు జ్యోతి, అనామిక, గీతిక, రోసీ బేబి కూడా సత్తా చాటలేదు.యూత్ వరల్డ్ మెడలిస్ట్ సానా మచా తడబడగా.. యూత్ వరల్డ్ చాంపియన్ అల్ఫ్యా విజేతగా నిలిచింది.

ఫైనల్స్ విజేతలు వీరే.. : 60 కిలోల వెయిట్ కేటగిరీలో ఎన్.బి.చాను(ఈశాన్య సరిహద్దు) 4-1తో సోనియా లాథేర్ (వాయవ్య)పై, 63 కిలోల వెయిట్‌లో ప్రాచీ(ఉత్తర) 4-1తో శశి చోప్రా(ఆగ్నేయ మధ్య)పై విజయం సాధించారు. 57 కిలోల వెయిట్‌లో పూనమ్ (ఆగ్నేయ మధ్య) 5-0తో ముస్కాన్(ఉత్తర)పై, 66 కిలోల వెయిట్‌లో అంజలి తుషీర్(తూర్పు) 5-0తో మీనారాణి(వాయవ్య)పై విజయం సాధించారు. 70 కిలోల వెయిట్‌లో అనుపమ(తూర్పు) లషు యాదవ్(ఆగ్నేయ మధ్య)పైన, 81 కిలోల వెయిట్‌లో అల్ఫియా పఠాన్(మధ్య) నందని (ఉత్తర)పై విజయం సాధించి టైటిల్ సొంతం చేసుకున్నారు.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, నార్త్‌వింగ్, జీవన్ సమృద్ధి, కొత్త ఇన్వెస్ట్‌మెంట్ బిల్డింగ్, ఎల్.ఐ.సి. అనెక్స్ బిల్డింగ్, [illegible], విశాఖపట్నం-530004

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద-జారీ చేయబడిన నోటీసు)

(I) ఋణగ్రహీత పేరు : శ్రీ శ్రీనివాస రావు మరిపి, డి.నెం.16-351, SKML కాలనీ, బిల్లాడి భవన్, ఆరిలోవ గవర్నమెంట్ డైరీ ఫామ్, విశాఖపట్నం-530040. మరొక చిరునామా : ఇండియన్ రైల్వేస్ క్లాస్ 1,2 మరియు 3, డీఆర్ఎమ్ ఆఫీస్, వాల్తేర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530008. మరొక చిరునామా : 1-104, గ్రౌండ్ ఫ్లోర్, [illegible] రెసిడెన్సీ, డి.నెం.13-1360/4, సర్వే నెం.42/5బి, టి.డి.నెం.492, చినగదిలి గ్రామము, వార్డు నెం.02, జోన్-1, ఆరిలోవ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530040.
(II) హౌసింగ్ లోన్ ఖాతా నెం : 711500010776 (ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం)
(III) చెల్లించవలసిన లోన్ బాకీ మొత్తము : రూ.17,49,520.21 పై (అక్షరాల పదిహేడు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలెను.
(IV) డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది : 28.08.2024
(V) సెక్యూర్డ్ ఆస్తి వివరములు : [illegible] రిజిస్టర్ డాక్యుమెంట్ నెం.1682/2020 [illegible] ఆస్తి [illegible]. విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చినగదిలి గ్రామం యొక్క సర్వే నెం.42/5బి, టి.డి.నెం.492 ప్రకారం మొత్తం విస్తీర్ణం 1358 చ॥గ॥లు లేదా 1158 చ॥మీ॥లలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాలో ఉన్న విస్తీర్ణం 30 చ॥గ॥లు లేదా 25.084 చ॥మీ॥లలోని స్థలం నందు ప్లింత్ ఏరియా 799 చ॥అ॥లుతో (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.104, డి.నెం.13-1360/4 (గ్రౌండ్ ఫ్లోర్-104), జివిఎంసి అసెస్మెంట్ కొత్త అసెస్‌మెంట్ నెం.108601778, అసెస్‌మెంట్ నెం.116999/407, ఎలక్ట్రికల్ కనెక్షన్ నెం.116346A054220862 తో కూడిన. మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు : [illegible] గారికి చెందిన మిగిలిన ఆస్తి, దక్షిణం : 60 అ॥ల రోడ్డు, పడమర : గవర్నమెంట్ స్కూల్ మరియు ఎన్. విజయలక్ష్మి గారికి చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం : [illegible] గారికి చెందిన ఆస్తి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్రస్తుతం ఫ్లాట్ నెం.104 అని పిలువబడే ఫ్లాట్ నెం.4 యొక్క హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఫ్లాట్ నెం.6, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఫ్లాట్ నెం.1. (ఇప్పటి నుండి సెక్యూర్డ్ ఆస్తి అని పిలువబడును).

పైన చెప్పబడిన ఋణగ్రహీత ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి నుండి ఇంటి ఋణం పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని సెక్యూరిటీగా తనఖా చేసియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను మరియు ఋణ ఒప్పందములను అనుసరించక మరియు సకాలంలో బకాయిలు చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా వర్గీకరించబడినది. కావున ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు తనఖా ఉంచిన ఆస్తిపై తగు చర్యల నిమిత్తము తిరుగు రశీదుతో ఉన్న రిజిస్టర్ పోస్టు ద్వారా తేది.28.08.2024 న డిమాండ్ నోటీసును పంపినారు. పంపించిన డిమాండ్ నోటీసు తిరిగి వచ్చినందున ఈ పత్రికా మూలకముగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పందం ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము పైన తెలిపిన మొత్తం బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుటకు దిగువ సంతకదారునికి అనివార్యమవుతుంది.

తేది : 26.09.2024 / ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇండియన్ బ్యాంక్ సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.ఎంఐజి-23, సీతమ్మధార, ఎచ్‌బి లే అవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా **తేది.21.06.2024**న స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.30-10-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.17-09-2024 నాటికి రూ.20,11,02,979/-** (అక్షరాల ఇరవై కోట్ల పదకొండు లక్షల రెండు వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రము)+ **తేది.18.09.2024** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ సత్య సాయి కన్‌స్ట్రక్షన్స్ (భాగస్వామ్య సంస్థ)**, డి.నెం.50-97-12, శ్రీ సత్య సాయి నిలయం, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక వైపు, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **పార్టనర్స్ : 1. శ్రీ చేకూరి కృష్ణంరాజు**, డి.నెం.50-97-12, శ్రీ సత్య సాయి నిలయం, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక వైపు, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **2. శ్రీమతి చేకూరి సునీత**, డి.నెం.50-97-12, శ్రీ సత్య సాయి నిలయం, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక వైపు, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **3. శ్రీ చేకూరి సాయి ఈశ్వర్ వర్మ**, డి.నెం.50-97-12, శ్రీ సత్య సాయి నిలయం, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక వైపు, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **4. శ్రీమతి చేకూరి సాయి సుమన**, డి.నెం.50-97-12, శ్రీ సత్య సాయి నిలయం, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుక వైపు, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **5. శ్రీ గొట్టుముక్కల ధర్మరాజు**, ఎంఐజి-సి-308, సాగర్ నగర్, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

ఆస్తి యొక్క పూర్తి వివరణ :

1. చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రేసపువానిపాలెం గ్రామం వద్ద సర్వే నెం.6 లోని సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, ప్లాట్ నెం.సి-29 లోని 167 చ॥గ॥లు లేదా 139.663 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.లు 11242 1A020 056341 & 11242- 1A020 176583 . ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం. 45532, ఎస్.నెం.6, డోర్ నెం.50-99-10తో గల ఆర్‌సిసి క్రింది మరియు మొదటి అంతస్తుల నందు ప్రతీది 887.50 చ॥అ॥లతో మరియు రెండవ అంతస్తు నందు 200 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఎల్‌ఐజి ప్లాట్ నెం.28, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ఎల్‌ఐజి ప్లాట్ నెం.సి-30, **ఉత్తరం :** ఎల్‌ఐజి ప్లాట్ నెం.సి-26. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 1**
రిజర్వు ధర : రూ.180.96 లక్షలు, ధరావత్తు : రూ.18.01 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2. చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రేసపువానిపాలెం గ్రామం వద్ద వార్డు నెం.26, సర్వే నెం.6, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, ప్లాట్ నెం.సి-28 లోని 191 చ॥గ॥లు లేదా 159.70 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.59272/1420, ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.46500/1097, డోర్ నెం.50-97-12తో, ప్లింత్ ఏరియా 890 చ॥అ॥లతో గల ఆర్‌సిసి రూఫ్ భవనం ఆస్తి. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ఎల్‌ఐజి ప్లాట్ నెం.సి-29, **ఉత్తరం :** ఎల్‌ఐజి ప్లాట్ నెం.సి-27. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 2**
రిజర్వు ధర : రూ.272.92 లక్షలు, ధరావత్తు : రూ.27.30 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

3. చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్నం జిల్లా, మధురవాడ ఎస్ఆర్ఓ., మధురవాడ గ్రామం & గ్రామ పంచాయితీ, చినగదిలి మండలం వద్ద సర్వే నెం.359, వుడా ఆమోదం పొందిన లే అవుట్ ఎల్.పి.నెం.15/89, ప్లాట్ నెం.67 లోని లోని 266.66 చ॥గ॥ల స్థలం విస్తీర్ణంలో ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.0192183, ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.3, డోర్ నెం.1-40తో గల ఆర్‌సిసి క్రింది అంతస్తులు ప్లింత్ ఏరియా 968 చ॥అ॥లు, మొదటి & రెండవ అంతస్తులు ప్రతీది 1359 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, మూడవ అంతస్తు నందు 650 చ॥అ॥లు ప్లింత్ ఏరియా, మొత్తం 4346 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.68, **దక్షిణం :** ప్లాట్ నెం.77, **పడమర :** ప్లాట్ నెం.66, **ఉత్తరం :** రోడ్డు. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 3**
రిజర్వు ధర : రూ.149.71 లక్షలు, ధరావత్తు : రూ.15.00 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

4. శ్రీమతి చేకూరి సునీత, భర్త : చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం జిల్లా, మధురవాడ ఎస్ఆర్ఓ., మధురవాడ గ్రామం & పంచాయితీ వద్ద చాణక్యపురి కాలనీ ఏరియా, సెంట్రల్ ఎక్సైజ్ మరియు ఇతర సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ హెచ్‌బి సొసైటీ లోని డి.నెం.1-51 దగ్గర, సర్వే నెం.లు 359, 362 & 372 పార్ట్స్, ప్లాట్ నెం.19 లోని 167 చ॥గ॥లు లేదా 139.63 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.20, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.18, **ఉత్తరం :** ఆర్ఆర్‌కె రాజు గారి స్థలం. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 4**
రిజర్వు ధర : రూ.75.15 లక్షలు, ధరావత్తు : రూ.7.60 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

5. చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం జిల్లా, మధురవాడ గ్రామం & పంచాయితీ, చినగదిలి మండలం వద్ద చాణక్యపురి కాలనీ ఏరియా, సెంట్రల్ ఎక్సైజ్ మరియు ఇతర సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ హెచ్‌బి సొసైటీ లోని డి.నెం.1-142 దగ్గర, సర్వే నెం.లు 359, ప్లాట్ నెం.50 లోని 226.66 చ॥గ॥లు లేదా 189.517 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.51, **దక్షిణం :** ప్లాట్ నెం.58, **పడమర :** ప్లాట్ నెం.49, **ఉత్తరం :** రోడ్డు. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 5**
రిజర్వు ధర : రూ.102.00 లక్షలు, ధరావత్తు : రూ.10.50 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

6. చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : హైదరాబాద్, ఎస్ఆర్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, హైదరాబాద్, సోమాజీగూడ, GHMC No.6-3-565,565/1/402, vide PTIN No.1100632306, లోని 816 చ॥గ॥లు లేదా 682.176 చ॥మీ॥ల మొత్తం భూమి విస్తీర్ణంలోని 82.48 చ॥గ॥లు లేదా 68.95 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా భూమి విస్తీర్ణంలోని "కెపిసి కృష్ణవేణి" అను పేరు గల అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు కామన్ ఏరియాలతో కలిపి 2350 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, రెండు కార్ పార్కింగ్ ఏరియాలతో గల ఫ్లాట్ నెం.402 (ప్రెమిసెస్ నెం.6-3-565 (పాత నెం.ఎఫ్-2-565). **అపార్ట్‌మెంట్ హద్దులు : ఉత్తరం :** శ్రీ సి.బి. జనిపోర్వాలా గారికి చెందిన ఇంటి నెం.6-3-566, **దక్షిణం :** ఇంటి నెం.6-3-565 యొక్క భాగం, **తూర్పు :** శ్రీ ఫిరాసత్ అలీ ఖాన్ గారికి చెందిన ఇంటి నెం.6-3-569, **పడమర :** దీని ద్వారా విక్రయించబడిన ఆస్తి వైపుకు పోవు పబ్లిక్ రోడ్డు 25'. **ఫ్లాట్ నెం.402 హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** వరండా & మెట్లు, **పడమర :** ఓపెన్ టు స్కై. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 6**
రిజర్వు ధర : రూ.164.63 లక్షలు, ధరావత్తు : రూ.16.50 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

7. చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్నం, విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మరియు జివిఎంసి పరిధిలో, రేసపువాని పాలెం గ్రామం, సర్వే నెం.12, టిపిటి కాలనీగా ప్రసిద్ధి చెందిన వుడా లే అవుట్, ఇంటి నెం.లుLIG N-93 & LIG N-94, డి.నెం.50-37-3&4 లోని 514.61 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 257.61 (అవిభాజ్యపు) మొత్తంలో 63 చ॥గ॥లు లేదా 52.676 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని "రాజేశ్వరి అన్నపూర్ణ సదన్" క్రింది అంతస్తు ఉత్తర భాగం నందు 1500 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఆఫీస్ స్పేస్ నెం.101. **అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఎల్‌ఐజి ఇ.నెం.ఎన్-92 ఇల్లు, **పడమర :** ఎల్‌ఐజి ఇ.నెం.99 & ఎన్-100 ఇల్లు, **ఉత్తరం:** ఎల్‌ఐజి ఇ.నెం.95. **క్రింది అంతస్తు నందు గల ఆఫీస్ స్పేస్ నెం.101 హద్దులు : తూర్పు :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం :** మెట్లు, కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు ఆఫీస్ స్పేస్ నెం.102, **పడమర :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 7**
రిజర్వు ధర : రూ.100.62 లక్షలు, ధరావత్తు : రూ.10.10 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

8. చేకూరి కృష్ణంరాజు గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్నం, విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మరియు జివిఎంసి పరిధిలో, రేసపువాని పాలెం గ్రామం, సర్వే నెం.12, టిపిటి కాలనీగా ప్రసిద్ధి చెందిన వుడా లే అవుట్, ఇంటి నెం.లుLIG N-93 & LIG N-94, డి.నెం.50-37-3 / 2 లోని 514.61 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 257.61 (అవిభాజ్యపు) మొత్తంలో 65.5 చ॥గ॥లు లేదా 54.766 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని "రాజేశ్వరి అన్నపూర్ణ సదన్" క్రింది అంతస్తు దక్షిణం భాగం నందు 1550 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఆఫీస్ స్పేస్ నెం.102. **అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఎన్-92 ఇల్లు, **పడమర :** ఎల్‌ఐజి ఇ.నెం.99 & ఎన్-100 ఇల్లు, **ఉత్తరం:** ఎల్‌ఐజి ఇ.నెం.95. **క్రింది అంతస్తు నందు గల ఆఫీస్ స్పేస్ నెం.102 హద్దులు : తూర్పు :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **పడమర :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** మెట్లు, కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు ఆఫీస్ స్పేస్ నెం.101. **ఆస్తి ఐడి నెం.: IDIB3047577084 - 8**
రిజర్వు ధర : రూ.103.91 లక్షలు, ధరావత్తు : రూ.10.40 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఈ - వేలము తేది మరియు సమయం : 30-10-2024, సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం) **ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ : లేదు**

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.29.10.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారి వెబ్‌సైట్ **(www.psballiance.com)** నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహాసీయబడినది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **M/s PSB Alliance** హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **psba@psballiance.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **https://ebkray.in/eauction-psb/bidder-registration** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ebkray.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. **https://ebkray.in/eauction-psb/bidder-registration** లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం / తేది : 25-09-2024

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నం